# పెన్నసాక్షిగా...

**-అరుణ బొమ్మారెడ్డి**

సమయం మూడు గంటలు. కాలేజీ తూగుతోంది. బయట ఎండ మండిపోతోంది. మా దిక్కుమాలిన దేశంలో ఎప్పుడూ ఒకటే ఋతువు. ఎప్పుడూ ఎండ 40 డిగ్రీల పైనే. కిటికీలోంచి బయటకు చూస్తూ నీరసంగా కూచున్నాను. (నాకు ప్రైవసీ లేదో అని ప్రిన్సిపల్ మొత్తుకుంటున్నా, నా సీటు ఖాళీ చెయ్యవమ్మా అని యుడిసి అంటున్నా వినిపించుకోకుండా). ఎదురుగా పెన్న! బారులు బారులు ఇసుక. పెన్నా నది గత వైభవానికి గుర్తుగా ఈ బారులుతీరిన ఇసుక మాత్రం మిగిలింది. ఇసుక తప్ప మరేమీ కనిపించడం లేదు. ఎండలో యింకా బాగా మెరుపులు చిందిస్తూంది. ఎక్కడా ఒక చుక్క నీరు లేదు, ఒకింత నీడ లేదు. కంపచెట్లు మాత్రం అక్కడక్కడా, యిసుక బారులకు కాపలా కాస్తున్నట్టున్నాయి. మా పల్లెటూరి కాలేజీలో కరెంటు లేదు. ఉక్క పోస్తోంది. కరెంటు లేకపోతే పోయే కనీసం వానొస్తే బాగుండు. దేశమంతా వానొచ్చి జనమంతా బాగుపడిపోతూంటే మా దేశంలో కనీసం మబ్బులయినా కమ్ముకోలేదు.

ఇదేమిటి! పిల్లలపుడే ఇద్దరూ, ముగ్గురూ జట్లుగా గేటు వైపు కదులుతున్నారు. గవర్నమెంటు కాలేజి వారసులు అలిసిపోయి, చెమటోడుతున్న ముఖాలతో ఇంటిదారి పట్టే ప్రయత్నంలో వున్నట్టున్నారు. ఇసుకలో పూల పూల లంగాలూ, రంగు రంగుల జాకెట్లూ గుంపుగా కదుల్తూ దూరమవుతున్నాయి. ఆ పక్కనే మరో ఇద్దరు ఆడవాళ్ళు చీరలు పైకి ఎగ్గట్టి, నెత్తిన కట్టెల మోపులు పెట్టుకుని ఏటికడ్డంగా నడుస్తున్నారు. ల్యాండ్‌స్కేప్‌లో బొమ్మల్లాగా- ల్యాండ్‌స్కేప్‌కి ప్రతిబింబాల్లాగా...

ఇక్కడి మనుషుల్ని చూస్తే ఆశ్చర్యమేస్తుంది. మనుషులో, యినుప కడ్డీలో పోల్చుకోలేము. ఒక్కరి శరీరంపైనా ఒక పావు కిలో కండ వుండదు. వానలు రావు. పంటలు పండవు. తిండికి, ఎండకు మాడి- పీక్కుపోయిన ముఖాలూ, ఎండిపోయిన శరీరాలూ. ఒక మనిషికీ మరో మనిషికీ పోలిక తెలీనంతగా కృశించిన దేహం. వయస్సు అసలు అంచనా కట్టలేం. 'గాడ్... వీళ్ళందరూ దేనికోసం బ్రతుకుతున్నారు? ఏ ఆశయాలు సిద్ధించడం కోసం ఈ కఠోర తపస్సు చేస్తున్నారు? ఏ శక్తి వీళ్ళను ముందుకి నడిపిస్తోంది?' పెద్దపెట్టున ఆక్రోశించింది నా మోడరన్ ఆత్మ.

ఒక వ్యక్తి సగం చినిగిపోయిన అట్టపెట్టెలో బ్రెడ్ ముక్కలూ, పిప్పరమెంట్లూ, సిగరెట్లూ, బీడీలు టౌను నుంచి తెచ్చి పల్లెలో అమ్ముతాడట. ఎన్ని బ్రెడ్ ముక్కలమ్మితే వంద రూపాయలవుతుంది. ఎన్ని సిగరెట్లమ్మితే ఒక చొక్కా కుట్టించుకోవచ్చు? ఆ పిప్పరమెంట్ల ఆదాయానికే పెళ్ళాం పిల్లలు- పిల్లవాడు ఏటిగట్టున కాలేజీలో. యిక వాడి వేషం చెప్పనక్కరలేదు. చాలీచాలని తిండితో, మాల్ న్యూట్రిషన్ వల్ల గుంటలు పడ్డ ముఖం, కంటి నిండా పుసులూ, ఎదుగుతున్న శరీరంతో పాటు ఎదగని గుడ్డపీలికలూ- రెండు తుండ గుడ్డలు పైనొకటీ, కిందొకటీ పిన్నులతో బిగించి కట్టుకొనీ వాడి మానాన్ని నిలబెట్టుకుంటున్నాడు. యిక కాలేజీలో ఇంగ్లీషు చెబితే వాడికేటి, యింకోటి చెబితే వాడికేం? వాడి బాధంతా ఆ పిన్ను ఎపుడు పుటుక్కుమంటుందో, దాంతో పై గుడ్డ పైకీ, కింది గుడ్డ కిందికీ పోతే తన మానం బోదా- ఇదీ ఆలోచన. వీడి తండ్రి ఒకప్పుడు రైతేమో, యిప్పుడు కనీసం కూలీ కూడా కాదు. ఈశ్వరా... రక్షించు. పరమేశా గంగ (కాదు కాదు పెన్న) విడుము పార్వతి చాలున్...

ఎవరో గాజులమ్మి ఎండనబడి తిరుగుతోంది. టౌనులో గాజులు వేసుకునే వాళ్ళు లేరు. ఇక్కడ గాజులు కొనేవాళ్ళు లేరు. ఏమి తిని బతుకుతుందీ అమ్మి? "పోనీ నేనో డజను గాజులు కొంటే పోలా ఆయమ్మికి సాయం జేసినట్లుంటుంది".

భుజాన రెండువైపులా ఖాకీ సంచుల్లో గాజులు మోస్తూ అడుగులో అడుగేస్తూ ఇటే వస్తోంది. కాలేజీ ఎదురుగా అరుగుమీద సంచీ దించింది. ప్రొద్దునెపుడో నూనెపెట్టి బిగించి దువ్విన జుట్టూ, వక్కాకుతో ఎరుపెక్కిన పళ్ళూ, పెదవులూ. నల్లటి ముఖాన ఎర్రగా మెరిసే కుంకుమ బొట్టూ. అతి పురాతనమైన నైలాను చీరా... ఇదీ ఆయమ్మి అవతారం. కళ్ళలో మెరుపులూ, మోములో తళుకులూ లేవు గానీ, జీవితం మీద మాత్రం ఏదో ఆశ వుంది. ఎర్రగా, మందారంలా నవ్వుతోంది. బస్సుకోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులకు గాజులమ్మజూపుతోంది.

కనీసం పది డజన్లయినా అమ్మితే బాగుండును. ఇప్పటికింకా పది కాలేదేమో. అసలీ గాజులెక్కడ నుంచి తెస్తుందీ? రోజుకి ఎన్నమ్ముతుంది? అడిగి తెలుసుకోవాలి. పాపం వీళ్ళ గురించి పట్టించుకునే దిక్కులేదు.

'పరశోధనెందుకూ, పైసాకు పనికి రాదు. ఓ డజను కొంటే పోలా?' నా అంతరాత్మ చెప్పుతోంది.

అబ్బా! బయటికెళ్ళాలి. పర్సులో చిల్లర లేదేమో! అందరూ చూస్తారేమో! బద్ధకంగా, నామోషీగా యింకా ఏదేదోగా వుంది. 'ఇంకో సారెపుడయినా, ఆ యమ్మాయి యింకొంచెం దగ్గరగా కనిపించినపుడు కొనొచ్చులెద్దూ. ఈరోజు మనసేం బాగోలేదు'. నాలోని కమ్యూనిస్టు నిద్రపోతోంది! అంతరాత్మ గిలగిలా తన్నుకుని కాసేపటికి మెల్లగా, పుత్తుగా, మధ్యాహ్నపుటెండలోకి జారుకుంది.

పెళ్ళి పార్టీ ఒకటి అపుడే వొచ్చి అరుగు మీద వాలింది.

గాజులమ్మికి మంచి బేరం తగిలింది.

పెళ్ళంటే... పట్టుచీరలు ధరించి, బంగారు నగలు సింగారించి, మల్లెపూలు, మామిడాకులూ, పందిళ్ళూ, బాజా, భజంత్రీలు అనుకుంటున్నారా... యివేవీ కాదండీ.

పెళ్ళంటే మా దేశంలో...

కాందిశీకుల్లాగా ఓ నలుగురు బయలుదేరి మురికిపట్టి, కంపుకొడుతూ, 'బ్యాక్టీరియా జోన్' లాంటి ఏదో గుళ్ళో చేసేస్తారు.

అరుగు మీద చేరిన పెళ్ళి జనం అంతా కలిపి ఓ పది మంది కూడా లేరు.

ఓ ఇద్దరు ముసలి ఆడవాళ్ళూ, నడివయసు స్త్రీలిద్దరూ, ఓ నలుగురు మగవాళ్ళూ ఓ చిన్న పిల్లా- రెండు పిలకలూ, పూసల దండతో, వాళ్ళలో పెళ్ళి కొడుకు కూడా ఉన్నట్టున్నాడు. కొత్త బట్టలేసుకుని దూరంగా నిలబడి యిసుకలోకి చూస్తున్న వ్యక్తి కాబోలు.

ఆడంగులు పట్టుబట్టల్లాంటివి ఎర్రవీ, ఆకుపచ్చవీ చీరలు కట్టుకున్నారు. తల్లో చెండుపూలు తురుముకున్నారు. ఆ నల్లటి విగ్రహాలపైన, ఆ ఎరుపూ, పసుపు నకిలీ జరీ బట్టలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. మనుషులు యింకింత నల్లగా మెరిసిపోతున్నారు.

ఓ రెండు బట్టల బ్యాగులూ, ఓ పాత యూరియా సంచిలో సరుకులు. ఇవీ పెళ్ళి సామగ్రి. వీళ్ళ ఆర్థిక పరిస్థితి మీ, నా ఊహకందంది. కనీసం రోజుకొక సారయినా తింటారో లేదో తలుచుకుంటే గుండెలు చల్లగా...

## స్వాగతం

**కో**టి కోయిలల గొంతులు
కోటి చామంతులు పూబంతులు
ఎలుగెత్తి పిలిచాయి నిన్ను
నీకోసం నీలాల మేఘాల
పందిరి వేసింది మిన్ను
గొబ్బెమ్మలు గంగిరెద్దులు
హరిదాసులు జంగం దేవుళ్లు
నీవొస్తున్నావనడానికి పైలెట్లు
చల్లగా మా వాడల్లోకి అడుగుపెట్టు
మమ్మావరించిన స్వార్థాన్ని
సంకుచితత్వాన్ని ఆవలికి నెట్టు
అసూయా ద్వేషాల్ని అంతరింపజేయి
నీతీ నిజాయితీలతో జీవితాన్ని సంతరింపజేయి
మా జీవితాలకందించు కొత్త కాంతి
సంక్రాంతీ నీకిదే స్వాగతం!

-వై.కె. మూర్తి

వణుకు పుడుతోంది.

కష్టంలో, కరవులో, ఆకలిలో, దుఃఖంలో పెళ్ళిళ్ళు మాత్రం ఆగవు.

ఈ కొత్త బట్టల పెళ్ళి కొడుక్కి కట్నమెంతో? ఈ సంవత్సరం కరువు గదా, కట్నం డబ్బుతో కొన్నాళ్ళు బతికేయొచ్చు, ఆ పెళ్లి కూతురి తల్లీ తండ్రీ చావనూ వచ్చు.

వీళ్ళపుడు పెన్నా తీరాన యింకొంచెం ముందుకు నడుచుకుంటూ వెళితే ఒక పది నిమిషాల్లో అశ్వర్థం చేరుకుంటారు.

మా దేశవాసులు ఒకప్పుడూ- వానకోసం, పెన్నలో యిసుక కాక, నీళ్ళ కోసం పూజలు చేసి ఓ రావి చెట్టుకీ, వేప చెట్టుకీ పెళ్ళి చేశారు. ఆ ఆదర్శ దంపతుల సన్నిధిలో, యిసుక తప్ప నీళ్ళు లేని పెన్న సాక్షిగా చాలా మంది అశ్వర్థంలో పెళ్ళిళ్ళు చేసుకుంటారు. ఆ జంటల్లో చాలామంది పారిపోయి వచ్చిన వాళ్ళని మా అత్త అపుడపుడంటూంటుంది. అలా పారిపోయి వచ్చిన జంటలకి ప్రొద్దునే పొలాలకు పొయ్యే అమ్మలూ, అయ్యలూ సాక్షులూ- బంధువులూ, చుట్టాలూ. "అట్లాంటి పెళ్ళిళ్ళు ఎన్నిజేసినామో" నవ్వుతుంది అత్త.

ఒక ఓబిళేసు ఓ లచ్చిమిదేవి మెళ్ళో పసుపుతాడు కట్టడంతో పెళ్ళి ముగుస్తుంది.

అంతవరకూ అక్కడే గట్టుమీద కూచుని గాజులమ్మితో కాలక్షేపం జేస్తున్న గళ్ళ లుంగీ సాయిబు, తువ్వాలు దులిపి భుజంమీద వేసుకుని "యినప సామాన్లకూ, డబ్బా రేకులకూ ద్రాక్ష పండ్లమ్మో" అని కేకేసి, ఒక్క క్షణం పిల్లలెవరయినా కొంటారేమోనని చూసి బండిని ఊర్లోకి మళ్ళించాడు.

ఇంకో దరిద్ర నారాయణుడు.

డబ్బులకు ద్రాక్ష పళ్ళిస్తే కొందును గానీ... యినప సామాన్లేడ నించి తేనబ్బా!

ఇంకో చాన్సు తప్పిపోయింది.

వస్తు విలువ, విక్రయం, కరెన్సీ యివన్నీ యింత దారుణంగా ఎపుడు మారినయ్యో నాకు తెలీకుండా పోయెనే.

యినప కడ్డీలూ, డబ్బారేకులూ ఏరిపెట్టాలిక నుంచీ.

'ఫలానా రాయల' వారి కాలంలో 'అంగళ్ళ రతనాలు అమ్మినారట యిచట.'

ఇపుడు మాత్రమేం, యినుప తుండులకూ, డబ్బా రేకులకూ ద్రాక్ష బుడ్డలిస్తున్నారు.

హు... రాళ్ళూ రప్పలూ తప్ప ఏముందిక్కడ అమ్మడానికయినా, కొనటానికయినా?

బస్సు కోసం ఎదురుచూస్తున్న మగవాళ్ళు అరుగుమీద నీడలో తువ్వాళ్ళు పరుచుకుని పడుకున్నారు. పొద్దు వాలిపోతోంది. బస్సు రాలేదు.

కిటికీకి ఈవల ఎవరో పిలుస్తున్నారు.

"మేడం... మేడం... కరణం మల్లీశ్వరి మీ కోసం వచ్చింది" జోక్ చేస్తూ అటెండర్.

"ఇహ్హిహ్హిహ్హి... ఇహి... ఇహ్హి." జలుబు నవ్వు.

"పరీక్ష ఫీజు మూడు వందల యాభై రూపాయలు ఫలానా తారీకు లోపల కట్టాలి."

"సరే మేడం" గొణిగింది. కళ్ళలో దైన్యం.

## హైకూలు

కొలను అంతా
ఆకుపచ్చ పళ్ళాలు
తామరాకులు

తారా నింగికి
అద్దం పట్టేలా వుంది
పెళ్లిపందిరి

జామ పండుకి
బుగ్గ ఎర్రబారింది
గోరింక ముద్దు

ఆవిరితెర
శోభనం గది నిండా
మల్లె గంధము

ముఖాన్ని నాకి
ముడుచుకుపోయింది
చేతిరుమాలు

*-బోజంకి వెంకటరవి*

ఆ కళ్ళల్లోకి చూసే ధైర్యం నాకు లేదు.

చూస్తే "ఫలానా తేదీకి ఫలానా వందలు తేలేను" అన్న సమాధానం స్పష్టంగా కనిపిస్తుంది.

మల్లి పక్క స్కూల్లో విద్యా వలంటీర్. ప్రైవేటుగా ఇంటరు పాసవ్వాలనుకుంటోంది. పొద్దున్నుంచి, సాయంత్రం దాకా స్కూల్లో మొత్తుకుంటే నెలకు వెయ్యి రూపాయలిస్తారు. దాంట్లో నాలుగు వందలు పోతే ఈ నెలలో సగం రోజులు ముగ్గురు వ్యక్తులు పస్తులుండాలి. ఇంటరు పాసయితే పంతులమ్మ కావొచ్చు.

కరణం మల్లీశ్వరి దీనగాథ వినడానికి మరో యిద్దరు కరుణామయులు గుమిగూడారు.

"మాకొక ఎకరం భూమి వుంది సార్. ఈసారి పంటేమీ లేదు. శనక్కాయ, వరి ఏమీ లేవు సార్. ఒకింద కంది వేసినాము. అదొక నాలుగు మూటలవుతాయి."

గాథ అయిపోయింది. గుంపు విడిపోయింది.

"ఈ పాపకి వెయిట్ లిఫ్టింగూ, త్రోబాల్ ఇట్లాంటి వాటి మీదున్న ఇంటరెస్టు చదువుమీద లేదు. చదువుకోదు. ఫీజు కట్టినా వేస్టు. మనకెందుకు సార్." కరుణామయుల మాటలు నా చెవిన పడుతూనే వున్నాయి.

పోనీ ఫీజు నేనిస్తానని చెబితేనో... తీసుకుంటుందో లేదో. ఇస్తానని గట్టిగా చెప్పలేకున్నాను. ఆ పిల్ల స్పష్టంగా అడిగితే బాగుండు. చచ్చినట్టు యిచ్చేదాన్ని. (అంతరాత్మ కోసం!)

కులమో గోత్రమో, లేక అభిమానమో ఏదో ఒకటి అడ్డు. ఆ పిల్ల అడగదూ- నేనివ్వను. ఆలోచనల హోరు. తలపోటెత్తిపోతూంది.

పద్దెనిమిదేళ్ళకే ఇంటి బాధ్యత నెత్తిమీద పడి పలకరించే బంధువులూ, చుట్టాలూ ఎవరూ లేని పల్లెలోనికి మెల్లగా వెళుతోంది మల్లి. ఆ పిల్ల బొమ్మ నెమ్మదిగా వెలిసిపోయింది నా కళ్ళ ముందు.

'మా నాయన లేడు మేడమ్. మాయమ్మ కూలిజేస్తుంది. నేను కాలేజీ ఫండు కట్టలేను మేడమ్.' ప్రిన్సిపల్‌కి మనవి జేసుకుంటున్న కదిరయ్య.

చిరుగుల చొక్కాతో, ఒక్కపూట తిండితో కాలేజీకొచ్చే దామోదర్.

రోజూ మజ్జిగన్నం క్యారియర్‌లో తెచ్చుకునే సుశీలా-

పొలం పని చేసిన బురద కాళ్ళతో కాలేజీకొచ్చే ఇంకా ఇంకా ఎంతోమంది బాధితులూ బాధాసర్పదష్టులూ...

"ఏముంది మేడం అంతా కూలి పనులు జేసుకునే వాళ్ళు. శెలవుల్లో నేనే వీళ్ళందరికీ అప్లికేషన్లిచ్చింది. ఏమొస్తుంది పాపం." ఆఫీస్ క్లర్క్ దయగా అంటున్నాడు.

గాడ్!... నేనేమీ చెయ్యలేనా? ఎవ్వరూ ఏమీ చెయ్యలేరా?

నేనిక్కడే, నాలాంటి యింకా ఎందరో అక్కడక్కడా, వరాలిచ్చే దేవుళ్ళు హైదరాబాదులో?

కోటి వరాలొద్దు మాకు
ఒక్క వరం చాలు
వానొస్తే చాలు
వరదక్కర్లేదు మాకు.
ఏదీ పెన్న... ఏదీ పెన్న.
ఇదీ మా దేశవాసుల ఘోష.

## చప్రులు + పేరడీలు

బద్ధకానికి కొవ్వెక్కింది
'పత్రిక'కి చందా కట్టి
చాచి కొడితే సరి

పులిరాజాని
దోమ కుట్టిందా
పాపం ఎయిడ్స్ ప్రచార 'మంట'

గులుం పేరుకుపోయింది
సెల్ ఫోన్ గుయ్ గుయ్
వావ్! చెవిలో అంతా మాయం

'చ'ంపడానికొస్తున్నాయ్
'ప్ర'క్కకు పారిపోండి
పేరడీ రాతలు

-చలపాక ప్రకాష్